Tue, 17 Sep-19; Sakshi - Hyderabad; Size : 180 sq.cm.; Circulation:313771;
Page : 13

# అమ్ముడుపోని స్పెక్ట్రమ్‌తో రూ.5.4 లక్షల కోట్ల నష్టం

- 5జీ స్పెక్ట్రమ్‌కు సహేతుక ధరలు నిర్ణయించాలి
- ప్రభుత్వానికి బ్రాడ్ బ్యాండ్ ఇండియా ఫోరం సూచన




**న్యూఢిల్లీ:** వివిధ రకాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రానున్న 5జీ స్పెక్ట్రమ్ వేలంలో ధరలను సహేతకుంగా నిర్ణయించాలని బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం (బీఐఎఫ్) కేంద్రానికి సూచించింది. గత స్పెక్టమ్ వేలం సందర్భంగా అమ్ముడుపోని రేడియో తరంగాల రూపంలో రూ.5.4 లక్షల కోట్ల మేర ఆర్థిక నష్టం వాటిల్లినట్టు పేర్కొంది. 5జీ స్పెక్ట్రమ్ రిజర్వ్ ధర చాలా ఎక్కువగా ఉందని వ్యాఖ్యానించింది. ఇతర దేశాలతో పోల్చి చూస్తే నాలుగు రెట్లు అధికంగా ధరలు ఉన్నట్టు పేర్కొంది. సత్వరమే దీన్ని సవరించాల్సిన అవసరాన్ని గుర్తు చేసింది. వేలం తలరాతను ధరే నిర్ణయిస్తుందని అభిప్రాయపడింది. ఈ వారం చివర్లో డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్ కీలక సమావేశం జరగనున్న నేపథ్యంలో బీఐఎఫ్ ఈ సూచనలు చేసినట్టుగా తెలుస్తోంది. స్పెక్ట్రమ్ వేలం విధానాలు, ధరలను కమిషన్ ఖరారు చేయనుంది. వేలం కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు జరుగుతుందన్న అంచనా ఉంది.